ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ 03.06.2025 సమయం 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా తమ స్పష్టమైన వైఖరిని ప్రపంచ దేశాలకు తెలియజెప్పేందుకు భారత అఖిలపక్ష ప్రతినిధి బృందాలు వివిధ దేశాల్లో పర్యటన కొనసాగిస్తున్నాయి.

2. భారత్, అమెరికాలు తమ వ్యాపారాలకు ప్రాధాన్యత మార్కెట్ లో ప్రవేశం కల్పించాలని కోరుకుంటున్నాయని - కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయల్ అన్నారు.

3. ఈరోజు అస్సాం, మేఘాలయ, నాగాలాండ్, మణిపూర్, మిజోరం, త్రిపురలోని కొన్ని ప్రాంతాలలో భారీ నుండి అతి భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది.

4. ఐపీఎల్ 2025లో ఈరోజు అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియంలో జరిగే ఫైనల్ మ్యాచ్ లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, పంజాబ్ కింగ్స్ జట్లు ఆడతాయి.

**ALL PARTY DELEGATION**

ఉగ్రవాదానికి వ్యతిరేకంగా తమ స్పష్టమైన వైఖరిని ప్రపంచ దేశాలకు తెలియజెప్పేందుకు భారత అఖిలపక్ష ప్రతినిధి బృందాలు వివిధ దేశాల్లో పర్యటన కొనసాగిస్తున్నాయి. అఖిలపక్ష బృందాల్లో ఒకటైన JD (U) ఎంపి సంజయ్ కుమార్ ఝా నేతృత్వంలోని అఖిలపక్ష ప్రతినిధి

బృందం - మలేషియా విదేశీ వ్యవహారాల పార్లమెంటరీ ప్రత్యేక కమిటీ, అంతర్జాతీయ వాణిజ్య సంఘంతో సమావేశమైంది. ఆ దేశ పార్లమెంట్ స్పీకర్ పైబీ తాన్ శ్రీ దాతో దే జోహారీ బిన్ అబ్దుల్ తో కూడా సమావేశం అయింది. శివసేన ఎంపి శ్రీకాంత్ షిండే నేతృత్వంలోని ప్రతినిధి బృందం లైబీరియా ప్రతినిధుల సంభ స్పీకర్ – రిచర్డ్ నాగ్బే కూన్ తో సమావేశమైంది. ఈ ప్రతినిధి బృందం లైబీరియా రిపబ్లిక్ అధ్యక్షుడు జోసెఫ్ న్యూమా బోకాయ్ తో పాటు ఆ దేశ విదేశాంగ మంత్రి సారా బెసోలో న్యాంటీని కూడా కలుసుకుంది. ఉగ్రవాదంపై భారత్ చేస్తున్న పోరాటంలో పరస్పరం సహకారం అందించుకోవాలని ఈ బృందం కోరింది. కాంగ్రెస్ ఎంపి శశిథరూర్ నేతృత్వంలోని అఖిలపక్ష ప్రతినిధి బృందం బ్రెజిల్ లో ఆ దేశ నాయకులను కలుసుకుంది. అనంతరం అమెరికాకు బయలుదేరి వెళ్తుంది. ఈ సందర్భంగా శశిథరూర్ మాట్లాడుతూ... వాషింగ్టన్ లో ఆ దేశ అధికారులు, సెనెటర్లు, కాంగ్రెస్ సభ్యులు, నిపుణులు, మీడియాతో వరుసగా సమావేశాలు జరుపుతామని చెప్పారు.

**సౌండ్ బైట్ ... శశిథరూర్**

**NSD**

**PIYUSH GOYAL:**

భారత్, అమెరికాలు తమ వ్యాపారాలకు ప్రాధాన్యత మార్కెట్ లో ప్రవేశం కల్పించాలని కోరుకుంటున్నాయని వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయల్ అన్నారు. ప్యారిస్ తో మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ మంత్రి... ఇందుకు సంబంధించి ప్రతిపాదిత ద్వైపాక్షిక, వాణిజ్య ఒప్పందంపై ఇరు దేశాలు కలిసి పనిచేస్తున్నాయని చెప్పారు. వాణిజ్యం, పెట్టుబడులు పెంపొందించేందుకు, ఫ్రెంచ్ నాయకులు, వ్యాపార ప్రతినిధులతో చర్చలు జరిపేందుకు గోయల్ ప్యారిస్ లో అధికార పర్యటన జరుపుతున్నారు.

**NSD**

**PM-AVIATION:**

భారత్ లోని విమానయాన రంగ సంస్థల్లో పెట్టుబడులు పెట్టవలసిందిగా ప్రధానమంత్రి

నరేంద్రమోదీ ప్రముఖ అంతర్జాతీయ విమానయాన సంస్థలను కోరారు. న్యూఢిల్లీలో జరిగిన అంతర్జాతీయ విమానయాన రవాణ సంఘం వార్షిక సర్వసభ్య సమావేశంలో ప్రసంగిస్తూ మోదీ... విమానయాన రంగంలో పెట్టుబడులు పెట్టేందుకు ప్రపంచ విమానయాన సంస్థలకు భారత్ ఒక అద్భుత అవకాశాన్ని కల్పిస్తోందని అన్నారు. 2014లో దేశంలో 74 విమానాశ్రయాలు ఉండేవని, ఆ సంఖ్య ఇప్పుడు 162 కు విస్తరించిందని చెప్పారు.

**సౌండ్ బైట్ ... నరేంద్రమోదీ**

**NSD**

## BREAK

ఆకాశవాణి వార్తలు వింటున్నారు. మరిన్ని updates కోసం హైదరాబాద్ ప్రాంతీయ వార్తా విభాగం "ఎక్స్" handle @ air news_hyd ను ఫాలో అవండి. AIR News Hyderabad YouTube Channel ను సబ్ స్క్రైబ్ చేయండి.

## VAISHNAW-PARAGUAY PREZ

రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ నిన్న న్యూఢిల్లీలో పరాగ్వే అధ్యక్షుడు శాంటియాగో పెనా పలాసియోస్‌ను కలుసుకున్నారు. వందే భారత్ రైళ్లను దిగుమతి చేసుకోవడానికి పలాసియోస్ ఆసక్తి వ్యక్తం చేశారని ఈ సందర్భంగా వైష్ణవ్ తెలిపారు. అట్లాంటిక్, పసిఫిక్ మహాసముద్రాలను అనుసంధానించే సెంట్రల్ బై-ఓషియానిక్ రైల్వే కారిడార్ ప్రాజెక్ట్ లో చేరాలని అధ్యక్షుడు పలాసియోస్ భారతదేశాన్ని కూడా ఆహ్వానించారని సామాజిక మాధ్యమం పోస్ట్ లో వైష్ణవ్ తెలిపారు.

## NSD

**NEET-PG 2025 POSTPONES:**

ఈనెల 15వ తేదిన జరగాల్సిన NEET-PG 2025 పరీక్ష వాయిదా పడింది. సుప్రీంకోర్ట్ ఆదేశాలను అనుసరిస్తూ NBE-MS ఒకే షిఫ్ట్ లో  NEET-PG 2025 నిర్వహించాలని నిర్ణయించింది. మరిన్ని పరీక్షా కేంద్రాలు, అవసరమైన మౌలిక సదుపాయాలు ఏర్పాటు

చేసేందుకు పరీక్షను వాయిదా వేసినట్లు, NEET-PG నిర్వహణకు – సవరించిన తేదిని త్వరలో తెలియజేస్తామని బోర్డ్ తెలిపింది.

**NSD**

**IMD WEATHER:**

ఈరోజు అస్సాం, మేఘాలయ, నాగాలాండ్, మణిపూర్, మిజోరం, త్రిపురలోని కొన్ని ప్రదేశాలలో భారీ నుండి అతి భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది. అలాగే అరుణాచల్ ప్రదేశ్, తూర్పు రాజస్థాన్, హర్యానా, చండీగఢ్, ఢిల్లీ, కేరళ, మహా, కొంకణ్, గోవా, పంజాబ్, ఉత్తరాఖండ్‌లోని కొన్ని చోట్ల కూడా ఈరోజు భారీ వర్షాలు కురుస్తాయని ఆ శాఖ తెలిపింది. జమ్మూ-కాశ్మీర్, లడఖ్, గిల్గిట్-బాల్టిస్తాన్-ముజఫరాబాద్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్, పంజాబ్, హర్యానా, చండీగఢ్, ఢిల్లీలలో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు కురుస్తాయని, రాబోయే రెండు రోజుల్లో ఒడిశా, పశ్చిమ బెంగాల్, కోస్తాంధ్ర, యానాం, తమిళనాడు, పుదుచ్చేరి, కారైకల్ లలో వేడి, తేమతో కూడిన వాతావరణ పరిస్థితులు ఉంటాయని వాతావరణ శాఖ సూచిందింది.

**NSD**

**PM - NORTHEAST FLOODS**

ఈశాన్య ప్రాంతాల్లో భారీ వర్షాలు, వరదల కారణంగా తలెత్తిన పరిస్థితిపై ప్రధానమంత్రి నరేంద్రమోదీ అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ, సిక్కిం ముఖ్యమంత్రి ప్రేమ్ సింగ్ తమాంగ్ లతో మాట్లాడారు. ఈ రాష్ట్రాలకు కేంద్రం తరుపున అన్ని విధాల సహాయం అందిస్తామని మోదీ హామి ఇచ్చారు.

**NSD**

**BIHAR DEATHS**

బీహార్ లోని సివాన్ జిల్లాలో నిన్న సాయంత్రం ఈదురుగాలులతో కూడిన వర్ష సంబంధ సంఘటనల్లో ఏడుగురు మరణించారు. ఈ భారీ వర్షం వల్ల భారీగా ఆస్థి నష్టం కూడా

సంభవించింది. అనేక చెట్లు, గోడలు కూలిపోయాయి.

**NSD**

## IPL FINAL

ఐపీఎల్ క్రికెట్ ఫైనల్ మ్యాచ్ ఈరోజు అహ్మదాబాద్‌లోని నరేంద్రమోదీ స్టేడియంలో జరుగుతుంది. టైటిల్ కోసం రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు, పంజాబ్ కింగ్స్ జట్టు తలపతాయి. ఈ మ్యాచ్ రాత్రి 7 గంటల 30 నిమిషాలకు ప్రారంభమవుతుంది. చండీగఢ్‌లో జరిగిన క్వాలిఫయర్ - 1లో రజత్ పాటిదార్ నేతృత్వంలోని ఆర్‌సీబీ 8 వికెట్ల తేడాతో గుజరాత్ టైటాన్స్ జట్టును ఓడించి నేరుగా ఫైనల్స్ కు చేరుకుంది. క్వాలిఫయర్-2 లో ముంబై ఇండియన్స్ జట్టును ఓడించి పంజాబ్ కింగ్స్ జట్టు ఫైనల్ కు చేరుకుంది.

## NSD

**ఎండ్**

ఆకాశవాణి వార్తలు సమాప్తం. తిరిగి సాయంత్రం 7 గంటల 05 నిమిషాలకు జాతీయ వార్తలు వింటారు.

## PM AVIATION:

Prime Minister Narendra Modi has invited world's leading aviation companies to invest in India, saying India has emerged as the world's third-largest domestic aviation market. Addressing the International Air Transport Association's Annual General Meeting in New Delhi, Mr Modi said, India presents an excellent opportunity for investment for the world's leading aviation companies. He underscored India's investment in world-class airport infrastructure, noting that in 2014, the country had 74 operational airports, which has now expanded to 162.

**<><><>**

## ALL PARTY DELEGATION

The all party delegation led by JD (U) MP Sanjay Kumar Jha held a meeting with Malaysia's Parliamentary Special Committee on Foreign Affairs and International Trade. The delegation also met with the Speaker of the House of Representatives, YB Tan Sri Dato' (Dr.) Johari bin Abdul.

The delegation led by Shiv Sena MP Shrikant Shinde held a meeting with the Speaker of the House of Representatives of Liberia, Richard Nagbe Koon and Group of Representatives. The delegation also met the President of the Republic of Liberia, Joseph Nyuma Boakai along with Liberia's Foreign Affairs Minister Sarah Beysolow Nyanti. Talking to the media, Mr. Shinde said that all the countries that the delegation visited have extended assurance and support in India's fight against terrorism.

The all party delegation led by Congress MP Shashi Tharoor met the President of the Committee on Foreign Affairs and National Defence of the Brazilian Chamber of Deputies, Federal Deputy Filipe Barros. Earlier the delegation also met Brazil's Secretary General of Foreign Affairs, Ambassador Maria Laura da Rocha at Itamaraty Palace. They also called on India-Brazil Friendship Front, headed by Brazilian senator Nelsinho Trad. The delegation will now be traveling to the US for its last leg of visit. Talking to the media, Congress MP Shashi Tharoor has said that in Washington they have a series of meetings set up with the entire range of government officials, legislators, senators, congressmen, influential think tanks, media and various committees in the House and the Senate, and some public addresses.

**<><><>**

Commerce Minister Piyush Goyal has said that India and US desire to give preferential market access to each other's businesses. Talking to Media persons in Paris, he said that both the countries are working together on the proposed bilateral trade agreement. Mr Goyal is in Paris on an official visit to hold talks with French leaders and business representatives to boost trade and investments.

**<><><>**

The National Board of Examinations in Medical Sciences (NBE-MS) has postponed the NEET-PG 2025 examination, which was earlier scheduled for 15th of this month. Complying with the Supreme Court order, NBEMS has decided to conduct NEET- PG 2025 in a single shift. The Board has said that the examination has been postponed to arrange for more test centres and required infrastructure. It added that the revised date to conduct of NEET-PG will be notified shortly.

**<><><>**

India Meteorological Department (IMD) has forecast heavy to very heavy rainfall over Assam, Meghalaya, Nagaland, Manipur, Mizoram, and Tripura today. Parts of Delhi, Arunachal Pradesh, East Rajasthan, Haryana, Chandigarh, Kerala, Mahe, Konkan, Goa, Punjab, and Uttarakhand are also likely to witness heavy rainfall throughout the day.

**<><><>**

In Assam, the flood situation has worsened further in the last 24 hours, spreading to five more districts. Now, over five lakh people across 22 districts are battling the rising waters, as the deluge continues to intensify. Over 1,250 villages are affected and 12,600 hectares of crop area have been damaged by floods. We have more from our correspondent:

**[V/C AMINUL -ASSAM FLOOD FINAL - 26 SECS ]**

The river Brahmaputra, Barak and all their tributaries are flowing above danger level. The flood damaged 89 roads and 4 bridges apart from other infrastructures during the last 24 hours. State Government has opened 165 Relief camps and 157 relief distribution centres. District Administrations has deployed SDRF teams for rescue and relief operations.

**P. RAJADURAI DP-I 03.06.2025**

**PM - NORTHEAST FLOODS**

Prime Minister Narendra Modi has spoken to Assam Chief Minister Himanta Biswa Sarma and Sikkim Chief Minister Prem Singh Tamang on the situation arising due to heavy rainfall and floods in the Northeast. Mr Modi has assured all help and support to the affected states. Assam Chief Minister Himanta Biswa Sarma said in a social media post that the Prime Minister called him to enquire about the current flood situation in Assam. Mr Sarma briefed him on how continuous rainfall in Assam and adjoining states has led to flooding and impacted many lives. He also apprised him of the relief operation undertaken by the state government. The Assam Chief Minister added that Mr Modi has expressed concern and assured full support from the Centre for relief and rehabilitation efforts. Meanwhile, Sikkim Chief Minister Prem Singh Tamang extended his gratitude for the Prime Minister's concern and support regarding the landslide and flood situation in Sikkim. He noted that the state administration remains fully committed to managing the situation and providing all necessary assistance to those affected.

**<><>ADARSH/1056**

**SHUKLA::ANJALI MP-I 03.06.2025**

**BIHAR DEATHS**

In Bihar, at least seven people died in separate incidents due to gusty winds and rain related incidents in Siwan district last evening. Strong winds and rain caused widespread destruction in Siwan district. Several trees were uprooted and walls collapsed due to the high-speed winds. In Bajitpur village of Lakhdinabiganj block, a tree fell on a moving vehicle, killing a local resident. Two women also lost their lives in separate incidents during gusty winds in the same block. In Basantpur block, three deaths were reported due to falling of tree and wall collapse during rain and gusty winds. An elderly woman lost her life in the GB Nagar police station area when a huge tree fell on her thatched house. The Disaster Management Department has appealed people to maintain alertness in view of inclement weather including high-speed winds, rainfall and probability of lightning in North Bihar and Western part of the state.

**DHARMENDRA/PATNA/MAIL/0710**

**SHUKLA MP-II 03.06.2025**

**REV. IPL FINAL**

Indian Premier League (IPL) 2025 is all set to get its new winner today as Royal Challengers Bengaluru and Punjab Kings will clash for the title at Narendra Modi Stadium in Ahmedabad. **The match will begin at 7:30 PM.** In a battle of titans, the Rajat Patidar-led RCB will hold an advantage over their opponents as they thrashed them by eight wickets in Qualifier one in Chandigarh to seal the direct entry to the final. However, Punjab had their way of bouncing back from the setback against Mumbai Indians in Qualifier two, courtesy of Shreyas Iyer's blistering 87 not out to keep their dream of winning a maiden title alive.

**CB/IANS/DIWAKER/0436**